## గ్రానైట్ పరిశ్రమతో వేలాది కుటుంబాలకు ఉపాధి





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

సోమవారం 30 డిసెంబర్ 2024



# సర్వే పనులతో సతమతం

**ఇప్పటికే తీరికలేనంతగా రోజువారీ విధులు**

**వెంటాడుతున్న ఖాళీలు.. ఆపై అదనపు బాధ్యతలు..**

**పని ఒత్తిడితో ఆవేదన.. నిధుల రాకపై ఆందోళన..**

**అశ్వారావుపేట**

గ్రామాలభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పనిభారంతో సతమతమవుతున్నారు. రోజువారీ విధులతోపాటు ప్రభుత్వం అదనంగా ఇస్తున్న సర్వే పనులతో వారు పని ఒత్తిడితో ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు కాకపోవంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఖాళీలు వెంటాడుతుండగా.. ఆపై మరికొన్ని పంచాయతీల్లో అదనపు బాధ్యతలు స్వీకరించాల్సి రావడం మరింత పనిభారాన్ని పెంచుతోంది. వారి మాతృశాఖ విధులతోపాటు మరిన్ని విధులు నిర్వర్తించాల్సి రావడంతో పని ఒత్తిడి అమాంతంగా పెరుగుతోంది. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 23 మండలాల్లో మొత్తం 481 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో సుమారు 40 పంచాయతీలకు కార్యదర్శులు లేరు. 27 మంది ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. వీరు అరకొర వేతనాలతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. అదనపు పని ఒత్తిడికి తోడు కార్యదర్శులు లేని పంచాయతీల బాధ్యతలను అదనంగా మోస్తున్నారు. ంంంగ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి పంచాయతీ కార్యదర్శులు ముందుండి పనిచేస్తున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, పచ్చదనం పెంపు, వీధి లైట్ల ఏర్పాటు వంటి మౌలిక సుదపాయాలను ప్రజలకు అందిస్తున్నారు. ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్న కార్యదర్శులు స్థానిక సమస్యలను పరిష్కరించడంలో నిధులు విడుదల కాక చేతులు ఎత్తేస్తున్నారు. వారి వేతనాలు సర్దుబాటు అయ్యే వరకు సొంత ఖర్చులు వెచ్చిస్తున్నారు. పెద్ద సమస్యలు పరిష్కరించాలంటే బిక్క మొహాలు వేస్తున్నారు. ఇంత పనిభారంతో కొట్టుమిట్టాడుతున్న కార్యదర్శులకు ప్రభుత్వం ఇతర సర్వే విధులు కేటాయించి మరింత పని ఒత్తిడిని పెంచుతోంది. ఫలితంగా ఇంటి పన్నులు వసూళ్ల లాంటి పనులు మూలనపడుతున్నాయి.

**రోజు వారీ పనులతో బిజీబిజీ..**

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం సహా రోజు వారీ పనులతో గ్రామ కార్యదర్శులు బిజీబిజీగా ఉంటున్నారు. - మిగతా3లో

# భద్రాద్రికి వచ్చే భక్తులు.. బొజ్జిగుప్ప, నారాయణపేటకు వెళ్లాలి

- గిరిజనుల స్టాళ్లు, ప్రదర్శనలపై అధికారులు ఏర్పాట్లు చేయాలి
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- ముక్కోటి ఏర్పాట్ల పరిశీలనలో భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్



# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి




మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# భద్రాద్రికి వచ్చే భక్తులు.. బొజ్జిగుప్ప, నారాయణపేటకు వెళ్లాలి

**భద్రాచలం :** ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను తిలకించేందుకు భద్రాచలం వచ్చే భక్తులు, పర్యాటకులు బొజ్జిగుప్ప, నారాయణపేట ప్రాంతాలను కూడా సందర్శించాలని భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ కోరారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గిరిజన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించేలా అధికారులు తగిన విధంగా ప్రచారం చేయాలని సూచించారు. అలాగే అక్కడికి వెళ్లేందుకు మార్గాలు కూడా భక్తులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రాచలంలో ఆదివారం సాయంత్రం పర్యటించిన ఆయన.. ముక్కోటి ఏర్పాట్లను, ఐటీడీఏ గిరిజన మ్యూజియం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముక్కోటికి వచ్చే భక్తుల కోసం జనవరి 5లోపు అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. గిరిజన పర్యాటక ప్రాంతాలైన బొజ్జిగుప్ప, నారాయణపేటతోపాటు భద్రాచలంలోని గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసే గుడారాల వద్దకు భక్తులు ఎక్కువగా వచ్చేలా తగిన ప్రచారం చేయాలని సూచించారు. అలాగే అటువైపు వెళ్లేందుకు మార్గాలను తెలిపేలా రూట్‌మ్యాపులు ఉంచాలన్నారు. అలాగే నది ఒడ్డున గుడారాలను ఆకర్షణీంగా ఏర్పాటు చేయాలని, అక్కడ మౌలిక వసతులు కల్పించాలని, గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలకు స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటీడీఏ పీవో రాహుల్, ఆర్డీవో దామోదర్‌రావు, దేవస్థానం ఈఈ రవీందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# గ్రానైట్ పరిశ్రమతో వేలాది కుటుంబాలకు ఉపాధి

**ఐక్యతతో పరిశ్రమను కాపాడుకుందాం**

**అధికారులు నోటీసులతో వేధించడం సరికాదు**

**గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ సమావేశంలో ఎంపీ వద్దిరాజు**



**ఖమ్మం :** గ్రానైట్ పరిశ్రమ.. వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తూ ఉపాధి కల్పిస్తోందని గాయత్రీ గ్రానైట్స్ అధినేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఖమ్మం బైపాస్‌రోడ్డులోని పీవీఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. తెలంగాణలో అనేక జిల్లాల్లో విస్తరించిన ఉన్న ఈ గ్రానైట్ పరిశ్రమ ద్వారా ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తోందని అన్నారు. అలాగే, గ్రానైట్ పరిశ్రమను నమ్ముకొని నిర్వాహకులు, హమాలీలు, మార్కర్స్ సహా ఇతర అనేక పనులకు సంబంధించిన వ్యకులు ఉపాధి పొందుతున్నారని వివరించారు. అందుకని ఐక్యంగా ఉండి పరిశ్రమను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. నష్టాల ఊబిలో ఉన్న పరిశ్రమను కాపాడుకునేందుకు ప్రభుత్వం కచ్చితంగా చేయూతనివ్వాలని అన్నారు. స్లాబ్ ప్రకారంగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ కొంతమంది పోలీసులు, మైనింగ్ అధికారులు గ్రానైట్ రంగంలోని వారిని దొంగలను చూసినట్లు చూడడం సరికాదని అన్నారు. లీజుకు తీసుకున్న ప్రాంతంలోనే క్వారీలు నడుపుతున్నప్పటికీ ఇటీవల కొందరు అధికారులు క్వారీ యజమానులను ఇబ్బంది పెట్టేలా ఈటీసీ నోటీసులు ఇస్తున్నారని అన్నారు. ఆ నోటీసులను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలుత గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని ఆవిష్కరించారు. అసోసియేషన్ బాధ్యులు తమ్మినేని సాగర్, రియాజ్, నరేందర్, వెంపటి ఉపేందర్, జానీ, నవీన్‌కుమార్, రహీం, శేషగిరి, శంకరాచారి, నూనావత్ కిషన్, బూర్ల కృష్ణ, శేఖర్, నర్సింహారావు, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్, రామ్మూర్తి, హనుమంతరావు, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సర్వే పనులతో సతమతం

-మొదటిపేజీ తరువాయి

పారిశుధ్య నిర్వహణ, తాగునీటిరు సరఫరా, వీధి లైట్ల ఏర్పాటు, నర్సరీల్లో మొక్కల పెంపకం, ఇంటి పన్నుల వసూళ్ల బాధ్యత పంచాయతీ కార్యదర్శులపైనే ఉంది. వీటిని సక్రమంగా నిర్వర్తించడానికే ఆపసోపాలు పడుతున్న కార్యదర్శులపై సర్వే పనులతో ప్రభుత్వం పనిభారం పెంచుతోంది. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో వీరి భాగస్వామ్యం ప్రధానంగా ఉంది. అలాగే పంచాయతీ ఓటర్ల జాబితా తయారీలోనూ వీరిదే కీలకపాత్ర. వీటికి తోడు తాజాగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కార్యదర్శుల నెత్తిన పెట్టింది. రోజూ చేసే పనులతో పనిభారం మోస్తున్న కార్యదర్శులకు సర్వే విధులు మరింత పని ఒత్తిడిని పెంచుతున్నాయి.

**వెంటాడుతున్న ఖాళీలు..**

జిల్లాలోని 481 గ్రామ పంచాయితీల్లో సుమారు 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి బాధ్యతలను ప్రభుత్వం పొరుగు పంచాయతీల కార్యదర్శులకు అదనంగా అప్పగించింది. అలాగే 27 మంది ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. వీరి నెల వేతనం కేవలం రూ.15 వేలు మాత్రమే. రెగ్యులర్ కార్యదర్శులతో సమానంగా ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు పని చేస్తూ అరకొర వేతనాలతోపాటు పనిభారం మోస్తున్నారు. పైగా వీరికి ప్రభుత్వం సుమారు 6 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. ఫలితంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడదల కాక, వేతనాలు సరిపోక అప్పులు తీసుకొచ్చి మరీ కొన్ని అభివృద్ధి పనులు చేస్తున్నారు.

**నిధులు అందక..**

ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులు అందక కార్యదర్శులు అవస్థలు పడుతున్నారు. ఆర్థికపరమైన అంశాలతో కూడిన విధులను నిర్వహించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు అందించేవి. వాటితో కార్యదర్శులు ప్రజా సమస్యలు పరిష్కరించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపడుతుండేవారు. సర్పంచ్‌ల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరి 1తో ముగియడంతో అప్పటి నుంచి పాలకవర్గాలు లేవు.

దీంతో ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల కావడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. గడిచిన ఏడాది కాలంలో మే నెల నిధులు మాత్రమే పంచాయతీలకు అందాయి. గ్రామ పంచాయతీలకు ఈజీఎస్, 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు వస్తుంటాయి. ప్రస్తుతం ఈ నిధులు ప్రభుత్వాల నుంచి అందడం లేదు. జనరల్ ఫండ్ నుంచి నిధులు వినియోగిస్తున్నారు. ప్రతి నెలా ఇంటి పన్నులు వసూలు చేసి వాటి నుంచి సిబ్బందికి వేతనాలు ఇస్తున్నారు. మిగిలినవి ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. నిధులు లేని కారణంగా పంచాయతీల కార్యదర్శులు స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనేక తంటాలు పడుతున్నారు.

# ఆలయం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు

**కరీంనగర్ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది. మొన్న రాజన్న కోడలు అక్రమంగా విక్రయానికి గురైన ఘటన మరిచిపోక ముందే ఆలయంలోని హుండీలో నగదు మాయం కలకలం సృష్టిస్తుంది. మరోవైపు మాంసాహారం ఆలయ ఆవరణలో పంపిణీ విమర్శలకు తావిస్తుంది.దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ లో వరుస ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలు సాగుతుండడం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది. నిత్యం వేలాది మంది భక్తులు సందర్శించే రాజన్న ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం, నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.గర్భాలయంలోని హుండీల నుంచి నగదు చోరీ అధికారుల నిర్లక్ష్యానికి, నిఘా వైఫల్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది. వారంలో మూడు సార్లు హుండీల నుంచి మైనర్లు డబ్బులు తీసుకుపోతుంటే నిఘా కెమెరాలు, భద్రతా సిబ్బంది, హడావిడి చేసే ఆలయ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొక్కుబడి చర్యలతో చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తి భావంతో భక్తులు సమర్పించే కానుకలు చోరీకి గురికావడం, కోడెలు అక్రమంగా విక్రయించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ప్రస్తుతం హుండీలో నగదు ఎత్తుకెళ్లిన ఇద్దరు మైనర్లను పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసి జువెనైల్ కు తరలించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గతంలో పలువురు హుండీలలోని నగదు కాజేసి కటకటాలపాలైన ఘటనలు ఉన్నాయి. ఓవైపు కోడెల గోల నడుస్తుంటే, ప్రస్తుతం హుండీలోని నగదు మైనర్లు ఎత్తుకెళ్లడం అధికారుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తుంది.మరోవైపు ఆలయ ఆవరణలో మాంసాహారం పంపిణీ వివాదాస్పదంగా మారింది. క్రిస్మస్ రోజున ఆలయ ఆవరణలో చికెన్ రైస్ ఎగ్ రైస్ గుర్తుతెలియని వ్యక్తులు పంపిణీ చేశారు. అన్యమత ప్రచారం అంటూ సర్వత్రా ఆందోళన వ్యక్తం కావడంతో అప్రమత్తమైన పోలీసులు, ఆలయ అధికారులు విచారణ చేపట్టారు. చివరకు చికెన్ రైస్ ఎగ్ రైస్ ఆలయ ఆవరణలో పంపిణీ చేయలేదని బయట పంపిణీ చేసిన దాన్ని నిత్యం అక్కడ అడుక్కునే నిరుపేద భక్తులు ఆలయ ఆవరణలోకి తీసుకొచ్చినట్లు స్పష్టం చేశారు. మరోసారి అలా జరగకుండా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.ఆలయ అధికారులు, నిఘా వర్గాలు చేతులుకాలక ఆకులు పట్టుకున్నట్లు వ్యవహరిస్తున్నా రనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా హుండీలో నగదు మాయంపై పోలీసులకు ఫిర్యాదు చేసి? ఆలయ ఆవరణలో మాంసాహారం పంపిణీతో శుద్ధిచేసి సంప్రోక్షణ నిర్వహించారు. ఇకనైనా అధికారులు మేల్కొని పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిచో ఆందోళన చేపట్టక తప్పదని విశ్వహిందూ పరిషత్, బిజెపి నాయకులు హెచ్చరించారు.మరోవైపు గత నెలలో రైతుల పేరిట రాజన్న కోడెలు పొంది అక్రమంగా విక్రయించిన విషయంపై అధికారులు విచారణ చేపట్టారు. ఇప్పటికే వరంగల్ జిల్లాకు చెందిన ముగ్గురిని అరెస్టు చేసి అక్రమంగా కోడెలు పొందిన వారి నుంచి 26 కోడెలు స్వాధీనం చేసుకుని రాజన్న గోషాలకు తరలించారు.మరోవైపు ఏడాది కాలంగా రాజన్న కోడెలు 1975 పొందిన వారు రైతులా, రైతుల మసుగులో దళారులా అని తేల్చేందుకు సమగ్ర సర్వే చేపట్టారు. సర్వే కోసం 20 మందిని నియమించి తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు, జిల్లాకు ఇద్దరు చొప్పున నియమించి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు నివేదిక సమర్పించనున్నారు. కలెక్టర్ సైతం రాజన్న గోశాలను సందర్శించి పశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆలయ అధికారులను, పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

# మండల మున్నూరు కాపులంతా ఐక్యంగాఉండాలి



కారేపల్లి, డిసెంబర్ 29,ప్రజా జ్యోతి:

రాబోయే భవిష్యత్ తరాలకు అన్ని విధాలుగా అండగా ఉండడం కోసం మున్నూరుకాపులంతా కలిసికట్టుగా ఐక్యంగా ఉండాలలి అడహక్ కమిటీ సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం అడహక్ కమిటీ అధ్యక్షుడు గమిడి నరసింహారావు అన్నారు.ఆదివారం సింగరేణి మండల కేంద్రంలోని ఆ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల నివాసంలో మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరే మున్నూరు కాపుల సంక్షేమానికి,అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.మరి కొద్ది రోజులలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి ముత్యాల సురేష్,కోశాధికారి వాకాటి సురేష్, కమిటీ సభ్యులు పొట్లకాయల రమేష్,తేళ్ల శ్రీనివాసరావు, కప్పెర రంగారావు,పగడాల నాగేశ్వరరావు, బండి వెంకన్న,బండి శ్రీనివాసరావు, నరసింహరావు,కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వితరణ




కారేపల్లి, డిసెంబర్29,ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవాలయానికి ఖమ్మం పట్టణానికి చెందిన నూతలపాటి నాగేశ్వరరావు 5016 రూపాయల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.శనివారం ఖమ్మంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణానికి దేవాలయ కమిటీ సభ్యులకు ప్రముఖ పురోహితులు తిరుమల చార్యుల సమక్షంలో ఈ నగదును నాగేశ్వరరావు అందచేసినారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి,వేములూరి కోటా చారి,రామాచారి,గుండోజు కృష్ణయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి







**-తోట రామాంజనేయులు**

**-కార్మికులకు కనీస వేతనాన్ని అందజేయాలి: నిమ్మటూరి రామకృష్ణ**

పాలేరు డిసెంబర్29 ప్రజా జ్యోతి

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు వేలాది రూపాయలు కిరాణా దుకాణాల వద్ద కూరగాయలు, కోడిగుడ్ల, అప్పులు తీసుకువచ్చి పిల్లలకు వండి వడ్డించడం జరుగుతాఉన్నదని, ఈ విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు సక్రమంగా బిల్లులు చెల్లించలేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే వారికిచ్చే అరకొర వేతనాలను కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా జనవరి 5వ తారీఖు లోపు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేశం, కార్మికులు కృష్ణకుమారి, నందిని, నాగమణి, శాంతమ్మ, నెల్లూరు కోటమ్మ, నరేష్, లక్ష్మీబాయమ్మ, షేకు కాసింబి, సుగుణ, వీరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు మూడు రోజుల శిక్ష

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషయల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మూడు రోజులు శిక్ష విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ....మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన నగరానికి చెందిన ఆటో డ్రైవర్ కు మూడు రోజులు శిక్ష విధించడంతో పాటు మరికొందరి రెండు వేల నుండి మూడు వేల వరకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతోందని, ఒక్కరి అజాగ్రత్త ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోందని అన్నారు. కొన్నిసార్లు మనం కరెక్టుగానే వెళ్తున్నా, అవతలి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తోందని, అయితే ఎక్కువ కేసుల్లో ప్రమాదాలకు మద్యం మత్తే కారణం అవుతున్నాయని అన్నారు. మందేసి రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# జ్ఞాపకార్థం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం












మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర వాస్తవ్యులు కీర్తిశేషులు మిరియాల అనసూయమ్మ భర్త శ్రీనివాసులు జ్ఞాపకార్థం సందర్భంగా కుమారుడు కోడలు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు , పద్మజ సహకారంతో ఈరోజు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి అందజేసిన కాశీ విశ్వేశ్వరరావు కి కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు మిరియాల అనసూయమ్మ శ్రీనివాసులు పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మిరియాల కాశి విశ్వేశ్వరరావు కోట నాగరాజు పాల్గొన్నారు

# ప్రజలకు విజ్ఞప్తి,న్యూసెన్స్ చేస్తే పోలీస్ హెచ్చరిక

**-నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు**

**-పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు.**




మధిర ప్రజా జ్యోతి

న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా (ఒకసారి పాత వార్తలను చూడండి) అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకొవాలి. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం,ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేస్తే చర్యలు తీసుకోబడును. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరుచున్నాము. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.

# లకావత్ లక్ష్మీకి నివాళులర్పించిన సైదులు నాయక్..





తల్లాడ, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తల్లి లకావత్ లక్ష్మీ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, ఉప్పలచెలక మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ ఆదివారం జూలూరుపాడు మండలంలోని మాచినేనిపేటతండా గ్రామంలో లకావత్ లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గిరిబాబుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గోగుల నరసింహారావు, అజ్మీరా దేవా, బదావత్ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# దాసరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...మట్టా.



సత్తుపల్లి డిసెంబర్29 ప్రజా జ్యోతి.

పట్టణంలోని కృషి రోడ్ కు చెందిన దాసరి ఫణి కుమార్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు,ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆదివారం ఆయన దిశ దిన కర్మ కావడంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు,కమల్ పాషా, రఫీ, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,గంగ్ర విజయ సారధి రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులున్నారు.

# చెరువు కాపలాకి వెళ్లి వ్యక్తి మృతి



కల్లూరు డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):

చెరువు కాపలాకి వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకుంది.మృతుని భార్య అక్కల లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం తన భర్త అక్కల వెంకటేశ్వర్లు (30), గ్రామ సమీపంలో ఉన్న మహాలింగం కుంట చెరువు కాపలాకి శనివారం రాత్రి వెళ్లాడని,ఆదివారం ఉదయాన్నే మేరుగు గోపి అటు వెళ్తుండగా చెరువు కట్టపై చెప్పులు చొక్కా కనబడటంతో కేకలు వేయగా కనిపించలేదని,చెరువులో ధర్మకోల్ షీట్ తో తయారుచేసిన పడవ ఉండటంతో అనుమానం వచ్చి చెరువులో దిగి వలను లాగి చూడగా అక్కల వెంకటేశ్వర్లు కాళ్లకు వల చిక్కుకొని చెరువులో పడి చనిపోయాడు.ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై డి హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వధూవరులకు ఆశీస్సులు తెలిపిన మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి.



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం రూరల్ మండలంలో ని రాం లీలా ఫంక్షన్ హల్ లో ఆదివారం జరిగిన క్రాంతి రణదేవ్,రవళి ల వివాహం కు మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాసరావు హాజరయ్యి వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. నల్ల మాధుల కృష్ణ,మహేష్,విజయ్,నాగరాజు,సందీప్,దశరధం,జమ్మి వీరబాబు,ఆంజనేయులు,మంచి రమేష్,మోడీ వెంకన్న,మోడల్ రవి,నవీన్,రామచంద్ర,నాగు,వేణు తదితరులు పాల్గొన్నారు.

# మధిర రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి చొరవతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషితో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును సిరిపురం గ్రామానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు, దెందుకూరు గ్రామం మధిర రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చేతుల మీదగా మొత్తం 98000/-రూపాయలు 60000,38000 ల చెక్కులను అందజేయడం జరిగింది అనంతరం డిసిసి కార్యదర్శి కర్లపుడి అప్పారావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచిందని, నిరుపేదలకు మరల సీఎం సహాయని చెక్కులు పంపిణీ చేస్తుందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రకాల అండగా ఉంటుందని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపుడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకటరవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మాం, జల్లేపల్లి ప్రసాద్, రావట్ల పుల్లచారి, బాధ సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు నుండి పాపకొల్లు రోడ్డు మార్గం పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు.



**కారేపల్లి, డిసెంబర్ 29,ప్రజా జ్యోతి :**
సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు నుండి జూలూరుపాడు మండలంలోని పాపకొల్లుకు వెళ్లే రహదారి మార్గాన్ని ఆదివారం స్థానిక నాయకుడు మాలోత్ భావ్ సింగ్, సహకార పరపతి సంఘం డైరెక్టర్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో భాగమైన జూలూరుపాడు మండలం వెళ్లాలంటే చీమలపాడు గ్రామ ప్రజలకు 40 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రతిపాదిత మార్గాన్ని పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో చీమలపాడు నుండి పాపకొల్లు వెళ్లేందుకు అటవీ మార్గం గుండా ఉన్న రహదారిని పరిశీలించి, ఎమ్మెల్యేకు వీడియో కాల్ ద్వారా సమాచారాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. ఈ మార్గ నిర్మాణం చేపడితే 40 కిలోమీటర్లు ఉన్న చీమలపాడు పాపకొల్లు మధ్య దూరం కేవలం 12 కిలోమీటర్లు మాత్రం పరిమితం అవుతుందన్నారు. మండల ప్రజల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని ఈ మార్గాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర వాసు, అజ్మీరా ఈర్యా, కళ్యాణ్, నాగులు, రమేష్, చంద్రగిరి నాగన్న, మూడు సూర్య, బాసు, బాలాజీ, ధారావత్ సురేష్, బానోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ముందుకు ఎదగాలి



**డిసెంబర్ 29,ప్రజా జ్యోతి :**
యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదిగే దిశగా ఆలోచన మారాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 45 వార్డులో నిర్వాహకులు చెరుకుపల్లి నాగరాజు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ షాపును ప్రారంభించి వారు మాట్లాడారు యువతతో పాటు చదువుకున్న నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల వైపు మొగ్గు చూపాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీ తో మంచి క్వాలిటీతో మీకు ఫ్లెక్సీలు డిజైన్ చేసి సమయానికి అందిస్తారని అన్నారు. స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫ్లెక్సీ షాపు 24 గంటలు అందుబాటులో ఉంటుందని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన నిర్వహకుల కు అన్ని లాభాలు చేకూరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకు రేణుక, ఇస్మాయిల్, రవ్వ రాంబాబు, ప్రజాపతి బు, రేణుక, ఉపేందర్, అనిల్, శశి కుమార్, సైదులు, శంకర్, గణేష్,

# న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

**-గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం పై ఉక్కుపడతం న్యూ ఇయర్ వేడుకల్లో వినియోగిస్తే కఠిన చర్యలు**

**-31 రాత్రి విస్తృతంగా తనిఖీలు...**

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు**



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**
నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని రఘునాథ పాలెం సీఐ కోరారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ఈనెల 31న రాత్రి రఘునాదపాలెం మండల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు.పోలీస్ సూచనలు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం.మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలిస్తారని, కావున యువత ఎవరూ కూడా త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు.త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడవడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు.అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహానాలతో ర్యాలీగా వెళ్లడం చయరాదు.మండాల ప్రజలు పైన తెలియజేయబడిన నిబంధనలు తప్పకుండా పాటిస్తూ, సంబంధిత పోలీస్ ల కి సహకరించగలరని కోరారు.

# పెనుబల్లి మండల ఫోటోగ్రాఫర్ ల"కుటుంబ సమ్మేళనం"





**పెనుబల్లి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**
పెనుబల్లి మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసికట్టుగా కుటుంబ సమేతంగా ఆదివారం నాడు మండల పరిధిలోని నీలాద్రిశ్వర ఆలయం నందు వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు, పెద్దలు అందరూ ఆటపాటలతో, డాన్స్ లతో ఆనందంలో మునిగి తేలియాడుతారు. అనంతరం పిల్లలు పెద్దలకు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేసారు. మండల అధ్యక్షుడు మల్లెల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రసంగిస్తూ ఫోటో గ్రాఫర్ యూనియన్ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉండాలని, రాష్ట్ర యూనియన్ ప్రవేశపెట్టిన కుటుంబ బరోసా పథకం గురించి వివరించారు. మండల యూనియన్ బలోపేతానికి, అభివృద్ధి కోసం సభ్యులందరూ పూర్తి సహాయ సహకారాలు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గౌరవ సలహాదారులు వేముల నరసింహారావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గోదా శ్రీనివాసరావు, పెనుబల్లి మండల అధ్యక్షులు మల్లెల సతీష్, ప్రధాన కార్యదర్శి చాట్ల భద్రం, కోశాధికారి పెద్దప్రోలు వరప్రసాద్ లతోపాటు సీనియర్ ఫోటో గ్రాఫర్లు వత్సవాయి కనకాచారి, జిల్లెల్ల ప్రసాద్, మల్లెల రాంబాబు, సోము ఈశ్వరాచారి, గుజ్జా హరీష్, మిద్దె భాస్కర్, అనంతోజు శ్రీను, షేక్ రంజాన్ వలి, కొనకళ్ళ మధు, జిల్లెల్ల కృష్ణ చైతన్య (నాని), మరకాల మధు, తుమ్మలపల్లి శ్రీను, ఏరుగట్ల కృష్ణ, కొనకళ్ళ జగదీష్, తదితరులు వారి కుటుంబ సమేతంగా హాజరయ్యారు.



# ముగిసిన నాలుగో రోజు ఆట.. ఆసీస్ 228/9

**డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:**
భారత్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి.. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 228/9 పరుగులు చేసింది. 333 పరుగుల లీడ్‌లో ఉంది. నాథన్ లైయన్(41లి), బోలాండ్ (10లి) క్రీజులో ఉన్నారు. కమిన్స్ 41, లబుషేన్ 70 పరుగులు చేశారు. భారత బౌలర్లలో బుమ్రా 4, సిరాజ్ 3 వికెట్లు, జడేజా ఒక వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 474, భారత్ 369 పరుగులు చేసింది.

